# సంఘంలో స్వార్థం

నల్లగొప్పు విఠల్



"అయ్యో! రాంబాబూ! ఏం చేస్తున్నావురా! భోంచేస్తున్నావా? బాబ్బాబు! కొంచెం. పంచదార తెచ్చిపెట్టు నాయనా! మీ మామయ్య ఆఫీసుకు టైం అవుతోందని ఒకటే గోల", పక్కింటి సీతారావమ్మ రాంబాబుని అడుగుతోంది.

"అలాగేనండీ!" తింటున్న అన్నంపళ్లెం పక్కనపెట్టి చేయి కడుక్కొని ఆమె దగ్గర డబ్బులు తీసుకొని పరిగెత్తాడు పన్నెండేళ్ళ కుర్రాడు రాంబాబు.

"నాయనా! రాంబాబు! ఏంరా కనపట్టం లేదు. సరేగాని కాస్త ముక్కుపొడుం తెచ్చిపెట్టు నాయనా" అంటూ వచ్చారు రామనాధం మాస్టారు.

"అలాగే నాకూ కూడా కాస్త మంచి నూనె తెచ్చిపెట్టు నాయనా?" ఎదురింటి లక్ష్మి అర్థింపు.

"ఒరే! రాంబాబు ఒక అరపెట్టె బర్కిలీ సిగరెట్స్ తీసుకురా!" మరో ప్రక్క శంకర్ ఆజ్ఞ.

ఆ వాడకట్టుకే అవసరాల రాంబాబు. ఈ రాంబాబు ఎవరు, ఏది తెమ్మన్నా, ఎప్పుడు తెమ్మన్నా ఎక్కడ కెళ్ళమన్నా ఎదురు చెప్పకుండా, మారు మాటాడకుండా, వెళతాడు ఈ అవసరాల రాంబాబు.

చిన్నప్పుడే తల్లీ, తండ్రీ పోయిన తనని పెంచిన ముసలయ్య. తనని ఎంతో శ్రద్ధగా, ప్రేమగా చూసుకుంటూంటే రాంబాబుకి అదే పదివేలు, అతను పెట్టింది తిని, ఇరుగు పొరుగుకి పనులన్నీ చేయటమే అతని దినచర్య.

కాని, ఒకనాడు.

రాంబాబు కారుకింద పడ్డాడు. హాస్పిటల్‌లో చేర్చారు కొందరు. ఈ విషయం వాడకట్టు అందరికీ తెలిసింది.

అయినా ఒక్కరు కదలలేదు.

ముసలయ్య రొప్పుతూ, రొప్పుతూ పరిగెత్తాడు.

డాక్టర్ ముసలయ్యని చూసి లోనికి తీసుకెళ్ళి రాంబాబుని చూపించాడు.

బెడ్ క్రింద భాగం అంతా రక్తమయం రాంబాబు ఎడం కాలు నజ్జు నజ్జు.

స్పృహలేని రాంబాబుని చూసి భోరున ఏడిచాడు ముసలయ్య.

డాక్టర్ జరపవలసిన కార్యక్రమం గురించి చెప్పాడు.

ఆపరేషన్ చేయాలి, రక్తం చాలా పోయింది. కనీసం వంద రూపాయలు కావాలి.

ఆ మాటలు విన్న ముసలయ్య పరిగెత్తుకుంటూ వాడకట్టు ప్రతిగడపా ఎక్కి అతి దీనంగా, జాలిగా, ప్రేమగా ఒక్కరినీ విడవకుండా అందర్నీ అడిగాడు.

కనీసం ఒక్కరైనా ఒక్క రూపాయి ఐనా ఇవ్వకపోగా, జాలి, దయకూడా చూపించకుండా 'కళ్ళు నెత్తి కెక్కాయా చూసి నడవాలి, రోడ్డు వీడి బాబుసొమ్మా' అని పుల విరుపు మాటలతో ముసలయ్యని తరిమేశారు.

నీరసంగా ముందుకు నడిచాడు ముసలయ్య.

హాస్పిటల్‌కు వచ్చిన ముసలయ్యకి రాంబాబు బెడ్‌మీద లేకపోవడం ఆందోళన కలిగించింది.

ఇంతలో డాక్టర్ వచ్చి, "తాతా! బాడ్ లక్! ఆ కుర్రాడు మరణించాడు." అని చెప్పాడు.

ముసలయ్య భోరున ఏడుస్తూ అక్కడే కూలబడిపోయి అవసరానికి ఏ మనిషిని ఎలా వాడుకోవాలో, ఎలా ఆడించాలో తెలిసి నటిస్తున్న ఈ లోకాన్ని, ఈ సంఘాన్ని, ఈ సంఘజనాన్ని కలిపి తిట్టూ, అన్యాయంగా మరణించిన రాంబాబుని పదేపదే తల్చుకుంటూ కుళ్ళి కుళ్ళి ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లి పడిపోయాడు ముసలయ్య హాస్పిటల్ వరండాలో.



ఎమెస్కో ప్రచురణ కర్తలు
యం. శేషాచలం అండ్ కం
మచిలీపట్నం, మద్రాసు-1
సికిందరాబాదు-3
MSCO
వారి యాజమాన్యంలో
(అశేషాంధ్ర) పాఠకలోకాన్ని
ఉర్రూతలూగిస్తున్న
(ఆంధ్రుల అభిమాన రచయిత్రి)
శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి
రచనలు
సెక్రటరీ
విజేత
ఆహుతి
జీవన తరంగాలు
మీనా
ఆశల శిఖరాలు
ఈ తరం కథ
బంగారు కలలు
బందీ
బహుమతి
జ్యోతి
సంయుక్త
నేను రచయిత్రిని కాను
ఆంధ్ర యువకుడా దారి ఇటు
దసరాకి
విడుదల కానున్నాయి
వివరాలకు:
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికందరాబాదు
500 003